https://vijayamdaily.com
# విజయం
అక్షర సమరానికి నాంది..
పేజీలు : 6
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
సోమవారం/జనవరి/9/2023
https://vijayamdaily.com





## కమలం వైపు..
# మడత చూపు..?

- గేరు మార్చేందుకు సిద్ధమైన 'కోరం'
- వారి వెంట క్యూ కట్టేందుకు సిద్ధంగా ఉన్న బీఆర్ఎస్ నేతలు
- ఇల్లెందులో మారుతున్న రాజకీయ సమీకరణాలు
- పొంగులేటితో పయనం ఖాయం.
- బీఆర్ఎస్‌కు బిగ్ షాక్ తప్పదా..?






ఇల్లెందులో రాజకీయ పరిణామాలు శరవేగంగా మారుతున్నాయి... ఇటీవల కాలంలోనే మారుతున్న అనేక పరిణామాలు అందుకు నిదర్శనం.. ఇల్లెందులో 'మడత' చూపులు తప్పదనిపిస్తోంది.. కారు పార్టీ నేతలు కమలం వైపు దండు కడుతున్నట్లు అనిపిస్తోంది.. కమలం పార్టీలోకి కారుదళం చేరికలకు రంగం సిద్ధమైయ్యారు.. చేరికలు ఎప్పుడనేది సమయం పై క్లారిటీ లేదు కానీ.. కారు దిగుడు ఖాయంగా కనిపిస్తోంది.. ముఖ్యనాయకత్వం ఆ నేత బాటలో పయనించేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు.. ఇందుకు సంబంధించిన అంశంపై ముఖ్యఅనుచరులతో చర్చించినట్లు తెలుస్తోంది.. ఇల్లెందులో రోజురోజుకు మారుతున్న రాజకీయ సమీకరణాలపై 'విజయం ప్రతినిధి' అందించే ప్రత్యేక కథనం..

(ఇల్లెందు-విజయంన్యూస్)




2లో..

## రాబోవు కురుక్షేత్ర యుద్ధానికి
# నేను సిద్ధం..!



- ప్రజలు కోరుకున్నది చేసి చూపిస్తా...
- వారి దీవెనలే నా ఎదుగుదలకు మూలకారణం
- జగనన్న ఆశీస్సులతోనే రాజకీయాల్లోకి వచ్చా
- రైట్ ఛాయిస్ అకాడమీ సెమినార్ లో మాజీ ఎంపీ పొంగులేటి

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

ఖమ్మం: యావత్తు ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు ఏదైతే కోరుకుంటున్నారో... కోరుకునేదాన్ని... తప్పకుండా రాబోయే రాజకీయాల్లో... రాబోయే చదరంగంలో...రాబోయే కురుక్షేత్రంలో ఖచ్చితంగా చేసి చూపిస్తానని... కురుక్షేత్ర యుద్ధానికి మీ శీనన్న సిద్ధంగా ఉన్నాడని ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఖమ్మం నగరంలోని రామకృష్ణ ఫంక్షన్లో రైట్ ఛాయిస్ అకాడమీ చైర్మన్ మెండెం కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో సుమారు రెండువేల మంది నిరుద్యోగులతో ఆదివారం ఏర్పాటు చేసిన సెమినార్కు పొంగులేటి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే....

మిగతా 2లో..

## షర్మిళ మేనిఫెస్టో...
# 'అదుర్స్'

- -పాలేరు ప్రజలకు బంపర్ ఆఫర్ -ప్రజాకర్షణ పథకాలను ప్రకటించనున్న షర్మిళ
- -మృతుల కుటుంబానికి రూ.25వేలు -ఆరోగ్యం బాలేకపోతే రూ.10వేలు
- -ప్రమాదంలో తీవ్రంగా గాయపడితే రూ.10వేలు-అతి త్వరలో మరిన్ని పథకాలు
- -స్వంత డబ్బులను నియోజకవర్గ ప్రజలకు కేటాయించనున్న షర్మిళ
- -ఈనెల 21 పాలేరు పర్యటించనున్న -షర్మిళ..అదే రోజు ముఖ్యనేతలతో సమావేశం

(పెండ్ర అంజయ్య,కూసుమంచి - విజయం న్యూస్)

పాలేరు నియోజకవర్గం మరో మునుగోడు కాబోతుందా..? ఉప ఎన్నికల్లో వరాల జల్లు కురిపించిన పార్టీ నాయకులు.. ఎన్నికల్లో ప్రజల డబ్బుల వర్షం కురిపించిన సంగతి తెలిసిందే..? ఓటుకు రూ. 5వేలు, తిన్నోళ్లకు తిన్నంత మాంసం, తాగినోళ్లకు తాగినంత మందు, ఇంటింటికి అర్థిక సహాయం, పార్టీ మారుతున్నోళ్లకు లక్షలలక్షలు నగదు.. అబ్బో చెప్పుకుంటూ పోతే చాటడంతా లిస్టే ఉంటుంది.. ఇలా డబ్బుల వర్షం కురిసింది మునుగోడులో..

మిగతా 2లో..



## జాతీయ రహదారి పై ఘోర రోడ్డు ప్రమాదం

-ముగ్గురు మృతి మరో ఐదుగురికి గాయాలు -అందరు జిల్లా వాసులే

2







vijayam_daily vijayam_telugu vijayam_news విజయం

# కమలం వైపు 'మడత' చూపు..?

(ఇల్లెందు-విజయంన్యూస్)

ఇల్లెందు పోరాటాలకు పురిటి గడ్డ ఉద్యమాలకు పెట్టింది పేరు. విప్లవ కమ్యూనిస్టు పార్టీలు దశాబ్దాలు ఆ తర్వాత తెలుగుదేశం, కాంగ్రెస్ తిష్ట వేశాయి. ఓ పర్యాయం టిడిపి గెలిస్తే, రెండు పర్యాయాలు కాంగ్రెస్ గెలిచింది. టిఆర్ఎస్ ఆవిర్భావం నుంచి ఇక్కడ జెండా పాతిన దాఖలు లేవు. కాంగ్రెస్ నుంచి కారు పార్టీలోకి వెళ్ళారే తప్ప.. స్వయంగా గెలిచింది లేదు.. కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన కోరం కనకయ్య కారు పార్టీలోకి వెళ్లి, ఆ తరువాత ఎన్నికల్లో పోటీ చేసి ఘోర ఓటమి చెందాడు.. అదే బాటలో ప్రస్తుతం కాంగ్రెస్ నుంచి గెలిచిన ఎమ్మెల్యే హరిప్రియ తిరిగి కారు పార్టీలోకి పోయి, మరోసారి పోటీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.. అయితే కారు పార్టీ ఏనాడు గెలవలేదు. రాబోయే రోజుల్లో అదే పరిస్థితి తప్పదనే ప్రచారం జరుగుతుంది.. పూర్వ కాలం నుంచి వస్తున్న సెంటిమెంట్ పునరావతమవుతుందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

**ఎప్పుడు ప్రతిపక్షమేనా..?**

ఇల్లెందు నియోజకవర్గం 1957లో ప్రత్యేక నియోజకవర్గంగా ఏర్పడింది.. ఆ నాటి నుంచి నేటి వరకు ఏ నాడు అధికారపార్టీ గెలిచింది లేదు. గతంలో కమ్యూనిస్టులు విజయం సాధించగా, 2009న కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయగా టిడిపి గెలిచింది. 2014,2018లో టిఆర్ఎస్ అధికారం చేపడితే ఇల్లెందులో కాంగ్రెస్ గెలిచింది. కారణమేంటంటే..? ప్రతిసారి స్థానిక ఎమ్మెల్యేకు సొంత పార్టీ నేతలు షాకిలిస్తుండటం గమనర్హం. ఇప్పుడు కూడా అదే పునావృతం అయ్యే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

**కమలం వైపు కీలక నేతలు?**

కమలం వైపు కీలక నేతలు చూస్తున్నారు.. ఒకప్పుడు చక్రం తిప్పిన సీనియర్ నాయకులు అందరు ఇప్పుడు కమలం వైపు దృష్టి సారిస్తున్నారు.. నిజానికి ఇల్లెందులో బిజెపికి అంత పట్టు లేదు.. ప్రస్తుత కాంగ్రెస్ పరిస్థితి రాష్ట్రంలో అల్ల కొల్లూలంగా ఉంది..దీంతో ఇక్కుడున్న నాయకులంతా కమలం వైపు చూస్తున్నారు.. అందుకు కారణాలు లేకపోలేదు.. టిఆర్ఎస్ లో ఇటీవల ఐటీ,ఈడి,సిబిఐ దాడులు అగ్రనాయకత్వంలో గుబులు రేపుతుంది. మరో వైపు బీజేపీ రాష్ట్రంలో దూకుడు పెంచింది.. కేంద్రంలో బీజేపీ మరోసారి అధికారంలోకి వచ్చే అవకాశాలున్నట్లు విశ్లేషకులు చెబుతున్నారు. కాంగ్రెస్ నాయకులు కంగారులో ఉన్నారు.. కనీసం పోటీ ఇచ్చే పరిస్థితి కూడా కనిపించడం లేదు. అందుకే ఇల్లెందు బీఆర్ఎస్స్ నాయకులు పార్టీని వేడి కమలం వైపు వెళ్లేందుకు చూస్తున్నట్లు తెలుస్తోంది.

**శీనన్న వైపు నేతల చూపు**

ఇల్లెందు నియోజకవర్గం నుంచి ఆయా పార్టీలో ఉన్న నాయకులందరు బీజేపీ వైపే చూస్తున్నట్లు కనిపిస్తున్నారు. అది కూడా మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీసుకునే నిర్ణయం పట్ల వివిధ పార్టీల నాయకులు కీలక అడుగులు వేసే అవకాశం ఉంది. ఇటీవల ఆయన రాజకీయ దూకుడును ప్రదర్శిస్తున్నారు. అవసరమైతే నా టీం ను మొత్తం గెలిపిస్తున్నాను అంటూ సంచలన వ్యాఖ్యలు చేసిన ఆయన ఏ పార్టీ వైపు వెళ్తున్నారో కూడా చెప్పకనే చెబుతున్నారు. ఈ లెక్కన చూస్తే శ్రీనివాస్ రెడ్డి బీఆర్ఎస్ ను వీడడం ఖాయంగా స్పష్టం అవుతుంది. సంక్రాంతి తర్వాత లేదా ఫిబ్రవరిలో తన రాజకీయ భవిష్యత్తును ప్రకటించనున్నారు. ఆయన నిర్ణయం కోసం ఇల్లందు నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున కీలక నేతలు స్థానిక ప్రజాప్రతినిధులు కాచుకుని కూర్చున్నారు.

**పెద్ద ఎత్తున చేరేందుకు స్థానిక ప్రజా ప్రతినిధులు సమాయత్నం?**

బీఆర్ఎస్ ను వీడి బిజెపిలో చేరేందుకు నాయకులు పెద్ద ఎత్తున సమయతమవుతున్నారు. అదే అదే కోవలు స్థానిక ప్రజాప్రతినిధులు సన్నద్ధమవుతున్నారు. అధికారంలో ఉన్న పార్టీ టిఆర్ఎస్ ఎక్కువ ఊహించుకుందామని అయితే బిల్లులు విషయంలో తీవ్రంగా నష్టపరిచిందని సర్పంచులు ఎంపీటీసీలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు తీవ్రంగా మారుతున్నాయి. మొదట కాంగ్రెస్ వైపు చూసిన ప్రస్తుతం పీసీసీలో కొట్లాట జరుగుతుంది. అది ఎప్పుడు ఉన్న సమస్య. క్రమశిక్షణకు మారుపేరుగా ఉన్న కమలం వైపే చూస్తే బాగుంటుంది అందరు అంచనా వేస్తున్నారు. ఇదే విషయాన్ని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. పెద్దగా క్యాడర్ లేని బిజెపికి కీలక నాయకులు మారితే బిజెపి ఓటవృక్షంగా మారే అవకాశం ఉంది. అదేవిధంగా శ్రీనివాస్ రెడ్డి తీసుకునే నిర్ణయం పట్ల రా రాజకీయ సునామీ రానుంది. పొంగిలేటి అనుచరుడుగా కోరం కనకయ్య గత కొన్ని నెలలుగా ఇల్లందు నియోజకవర్గంలో తీవ్రంగా శ్రమిస్తున్నాడు. చనిపోయే కుటుంబాలను ఆదుకోవడం, వారికి ఆర్థిక సహాయం ఇవ్వడం పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. శ్రీనివాస్ రెడ్డి తీసుకునే రాజకీయం నిర్ణయం పట్లనే కనకయ్య తన నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. పెద్దకియ పెద్ద ఎత్తున వీరిద్దరూ పార్టీ వీడితే రాజకీయ సునామీ సంచలన తుఫానుగా మారనుంది.

**మడతపై నజర్?**

సీనియర్ నాయకుడు మడత వెంకట గౌడ్ గత నాలుగు సంవత్సరాలుగా సైలెంట్ గా ఉంటున్నాడు. పలు పార్టీలు ఆయనకు ఆఫర్లు ఇచ్చిన గాని తిరస్కరిస్తూ వచ్చాడు. ఇప్పుడు ఎన్నికలు వస్తున్నాడంతో ఇల్లెందులో ఆయన అభిమానులు ఎదురుచూస్తున్నారు. ఏ నిర్ణయం తీసుకుంటాడనేది ఉత్కంఠ భరితంగా మారింది. 2014 సమయంలోనే బిజెపి పెద్ద ఎత్తున ఆయనకు ఆపర్ వచ్చింది. కోరం కనకయ్యను వీడి వచ్చే ప్రసక్తి లేదని స్పష్టం చేసిన మడత. ప్రస్తుతం ఆయన రాజకీయంగా మౌనంగా ఉన్నారు. మడత రీఎంట్రీ ఇస్తే పరిణామాలని ఒకేసారి మారుతాయి. కోరం, శ్రీనివాస్ రెడ్డిల వైపు నిలుస్తాడా లేదా మరోవైపు మొగ్గుతాడు అనేది వేచి చూడాలి. పలుమార్లు శ్రీనివాస్ రెడ్డి మడత వెంకట్ గౌడ్ తో సంప్రదింపులు జరిగినట్టు ప్రచారం జరిగింది. మరోవైపు కాంగ్రెస్ ఇతర పార్టీలు కూడా మడత కోసం కాచుకొని కూర్చున్నాయి. మడత అడుగుతో రాజకీయ పరిణామాలు ఒక్కసారిగా మారుతాయి అనడంలో సందేహం లేదు. ఇదే విషయాన్ని రాజకీయ విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు.

## రాబోవు కురుక్షేత్ర యుద్ధానికి

# నేను సిద్ధం..!

(మొదటిపేజీ తరువాయి)

కల్లూరు మండలం నారాయణపురం అనే చిన్న గ్రామంలో వ్యవసాయ కుటుంబంలో పుట్టి పెరిగిన నేను చిన్నచిన్న వ్యాపారాలు చేస్తూ.. దినదినాభివృద్ధి జరిగి భగవంతుడి దయతో ఆర్థికంగా నిలదొక్కుకున్నా... ఆ తర్వాత 2013 ఫిబ్రవరి 23వ తేదీన దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి తనయుడు జగనన్న ఆశీస్సులతో రాజకీయాల్లోకి రావడం జరిగింది... రాజకీయాల్లోకి వచ్చిన 13 నెలల ఆనతి కాలంలోనే ప్రజల ఆశీస్సులు... దీవెనలతో ఎంపీగా గెలిచాను... నిత్యం ప్రజలతోనే ఉంటూ ప్రజాప్రతినిధిగా ప్రభుత్వం ద్వారా వారికి చేయాల్సింది చేశాను... ప్రభుత్వం ద్వారా కానీ వాటిని వ్యక్తిగతంగా చేసి చూపాను... గడిచిన నాలుగు సంవత్సరాలుగా నాకు ఎటువంటి పదవులు లేకపోయినా ప్రజల మధ్యనే ఉంటూ వారికి తోడు నీడగా... అండగా ఉంటూ కష్టం వస్తే మీ శీనన్న ఉన్నాడనే నమ్మకాన్ని... భరోసా కల్పించాను. ఈనాడు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏ గడప తటినా శీనన్న మాయాన్న... శీనన్న ఈ ఇంటి బిడ్డ... మా ఇంటి బిడ్డ అనే వారు లక్షలాది మంది ఉన్నారు. వారి ఆశీస్సులతో రాబోవు ఎన్నికల్లో ఖచ్చితంగా పోటీ చేసి తీరుతాను.

**విద్యతోనే ఏదైనా సాధ్యం...**

ఈ ప్రపంచంలో దేనైనా సాధించగల ఒకే ఒక్క ఆయుధం విద్య మాత్రమే... అలాంటి విద్యలో రాణించి... మంచి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలి... మన తల్లిదండ్రులు పడిన కష్టనష్టాలు మనం మన పిల్లలు పడకూడదనే ఆలోచనతో ముందుకు సాగాలి. ఉమ్మడి ఖమ్మంజిల్లాలోనే కాదు... రాష్ట్ర స్థాయిలోనే రైట్ ఛాయిస్ అకాడమీ నిరుద్యోగుల బెస్ట్ ఛాయిస్ గా ఎదిగిందంటే ఆ ఘనత అకాడమీ చైర్మన్ మెండెం కిరణ్ కుమార్ కు దక్కుతుంది... ఆయనకున్న నిబద్ధత... క్రమశిక్షణ దీనికి ప్రధాన కారణం... అలాంటి నిబద్ధత... క్రమశిక్షణను మీరు కూడా పాటిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని నిరుద్యోగులను ఉద్దేశించి పొంగులేటి ప్రసంగించారు.



## జాతీయ రహదారి పై ఘోర రోడ్డు ప్రమాదం

(నల్లగొండ-విజయంన్యూస్):

హైదరాబాద్ జాతీయ రహదారిపై ఘోర ప్రమాదం జరిగింది.. ముగ్గురు యువకులు మృతి చెందగా, మరో ఐదుగురికి గాయాలు పాలైన సంఘటన ఆదివారం తెల్లవారు జామున నల్గొండ జిల్లాలో చోటు చేసుకుంది.వీరంతా ఖమ్మం జిల్లా వాసులు కావడంతో ఖమ్మం నగరంలోని ఖిల్లా ప్రాంతమంతా విషాదం నెలకొంది. పూర్తి వివరాల్లోకి వెళ్తే ఖమ్మం నగరంలోని ఖిల్లా ప్రాంతానికి చెందిన 8మంది యువకులు హైదరాబాద్ లోని ఓ వివాహ వలీమా కార్యక్రమానికి కారులో వెళ్లారు. వివాహ కార్యక్రమంకు హాజరై తిరిగి ఇంటకి వస్తున్న సందర్భంలో తెల్లవారుజామున హైదరాబాద్-విజయవాడ 65వ జాతీయ రహదారిపై కట్టంగూరు శివారులో ఎరసాని గూడెం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కారు డివైడర్ ను ఢీకొట్టగా కారు పూర్తిగా ద్వంసమైంది.దీంతో ముగ్గురు యువకులు అక్కడిక్కడే మృతి మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. వారిని స్థానికులు, పోలీసులు నార్కట్ పల్లి కామినేని ఆసుపత్రికి తరలింపు. ఎండి ఇద్దాక్ (21), ఎస్ కే.సమీర్ (21), ఎస్ కే.యాసీన్ (18) చనిపోయారు. దీంతో ఖమ్మం నగరంలోని ఖిల్లా సమీపంలో విషాదం నెలకొంది. అందర కావాల్సిన వారు కావడంతో ముస్లింలు నార్కెట్ పల్లికి తరలివెళ్లారు. ఈ సంఘటన తెలుసుకున్న మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నగర కమిటీ అధ్యక్షుడు జావిద్, కార్పొరేటర్లు, ముస్లీ,మైనార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు సంతాపం వ్యక్తం చేశారు.

## జిల్లాలో మాజీ ఎంపీ పొంగులేటి పర్యటన



(ఖమ్మం-విజయంన్యూస్):

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మంజిల్లాలో ఆదివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా ఖమ్మం నగరంలోని రామకృష్ణ ఫంక్షన్ హాల్లో జరిగిన రైట్ఛాయిస్ అకాడమీ సెమినార్లో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్లో జరిగిన చింతనిప్పు కృష్ణ చైతన్య కుమార్తె మొదటి పుట్టిన రోజు వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఎస్.ఆర్. గార్డెన్స్ లో జరిగిన ఆర్ ఎం పీ వైద్యుల ప్రథమ మహాసభలో పాల్గొని ప్రసంగించారు. అదేవిధంగా ఖానాపురం, బల్లేపల్లి డివిజన్లలో పర్యటించి పలు కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. ఖమ్మ ం రూరల్ మండలంలోని దానవాయిగూడెం, ఆరెకోడు, ముత్తగూడెం గ్రామాలను సందర్శించారు. పలు శుభకార్యక్రమాల్లో పాల్గొన్నారు. పలు కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. చింతకాని మండలం మత్కేపల్లి నామవరం, జగన్నాథపురం గ్రామాల్లో పలు కుటుంబాలను పరామర్శించారు. శుభ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కొణిజర్ల మండలం పెద్దగోపతిలో జరిగిన చర్చి ప్రారంభోత్సవ వేడుకలో పాల్గొన్నారు. పలు ప్రయివేటు కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, డీసీసీబీ మాజీ ఛైర్మన్ మువ్వా విజయబాబు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, బొమ్మెర రామ్మూర్తి, డాక్టర్ కోటా రాంబాబు, వైరా నియోజకవర్గ ఆత్మకమిటీ ఛైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, కొణిజర్ల ఎంపీపీ గోసు మధు, కార్పొరేటర్లు దొడ్డా నగేష్, మలీదు జగన్, దుంపల రవికుమార్, మైనారిటీ నాయకులు షేక్ ఇమామ్, వడ్డెబోయిన శ్రీను, చింతమళ్ల గురుమూర్తి, బోడా శ్రావణ్ కుమార్, అల్లీపురం నాగేశ్వరరావు, అర్వపల్లి శివ, ఎయిర్టెల్ నరసింహారావు, పండిట్, అజ్మీరా అశోక్ నాయక్, మద్ది కిశోర్ రెడ్డి, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, యువనేత గోపి, మెండె వెంకటేశ్ యాదవ్, సూతగాని ఉపేందర్, కాంపాటి రమేష్, దుర్గా, మొగిలిచర్ల సైదులు, వట్టికూటి సైదులు గౌడ్, సర్పంచ్ పరికపల్లి శీను, రాయల పుల్లయ్య, నరసింహారావు, రంజిత్, తిరుమల రెడ్డి, కన్నెబోయిన సీతారామయ్య, నారపోగు వెంకటేశ్వర్లు, వలమాల నాగేశ్వరరావు, బూర వీరబాబు, నెల్లూరి రమేష్, ఆలస్యం నాగయ్య, ఎంపీటీసీ తిరుపతి అంజయ్య, బాలకృష్ణ, తిరుపతి చలమయ్య, మందడపు శీను, తిరుపతి రామ్మూర్తి, కోలేటి రాధ తదితరులు ఉన్నారు.

# షర్మిళ మేనిఫెస్టో... 'అదుర్స్'



(మొదటిపేజీ తరువాయి)

అలాంటి పరిస్థితి పాలేరు నియోజకవర్గంలో చూడబోతున్నామా..? పాలేరులో పోటీ చేస్తామనే నాయకులు వరాల జల్లు కురిపించబోతున్నారా..? అంటే అది నిజం కాబోతుందన్నట్లే కనిపిస్తోంది రాజకీయ నాయకుల తీరు చూస్తుంటే..? ఒక వైపు కందాళ ఉపేందర్ రెడ్డి బడికి, గుడికి, చచ్చిపోయినోళ్లకు, బతికున్నోళ్లకు డబ్బుల పంచుతుంటే.. మరో పక్క పాలేరులో పోటీ చేసేందుకు వచ్చిన షర్మిళ అంతకంటే రెట్టింపులో చేయూతనందించేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది.. ఆమె ప్రత్యేకంగా మానిఫెస్టో తయారు చేసుకున్నట్లు తెలుస్తోంది.. వరాల వర్షం కురిపించడమే కాకుండా, ఎవరు ఊహించని విధంగా అర్థిక చేయూతనందించాలని షర్మిళ భావిస్తున్నట్లు తెలుస్తోంది.. ఇప్పటికే ఆమె ప్రతి మనిషి చనిపోయిన కుటుంబానికి రూ.25వేల చొప్పున అర్థిక చేయూతనందిస్తున్న షర్మిళ టీమ్.. ఆ తరువాత బంఫర్ ఆపర్లనే ప్రకటిస్తున్నట్లు తెలుస్తోంది.. షర్మిళ ప్రకటిస్తున్న బంఫర్ ఆపర్లపై 'విజయం ప్రతినిధి' అందించే ప్రత్యేక కథనం.

పాలేరు నియోజకవర్గం ప్రజలకు శుభవార్త చెబుతుంది..?ఆమె మోసుకోస్తుంది ప్రజాఅకర్షణ పథకాలు.. ప్రజలందరికి బంపర్ ఆఫర్స్ ప్రకటిస్తున్నది.. ఒక్కటి కాదు.. రెండు కాదు.. పదుల సంఖ్యలో ప్రజాకర్షణ పథకాలను(వ్యక్తిగత సహాయం) ప్రకటించనున్నారు.. ప్రజలందరికి..నాయకులకు బంఫర్ ఆపర్స్ ప్రకటిస్తున్నట్లు సమాచారం. ఇంతకు ఏం పథకాలు.. ఎలా ఉంటాయో.. ఒక సారి చూద్దాం..

తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా మారిన పాలేరు నియోజకర్గంలో పోటీ చేసే ఆశావాహుల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుంది.. జనరల్ స్థానమైన పాలేరులో పోటీ చేసేందుకు బడా బాబులు ఆసక్తి చూపిస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రంలోని కొన్ని పార్టీలకు అధ్యక్షులుగా ఉన్న నాయకులు పాలేరు వైపు చూస్తుండగా.. మరికొంత మంది నాయకులు పాలేరు వైపు చూస్తున్నారు.. అందులో భాగంగానే వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిళ కూడా పాలేరు నియోజకవర్గంలో పోటీ చేస్తానని ఇప్పటికే ప్రకటించారు. అయితే ప్రస్తుతం పాలేరు నియోజకవర్గంలో



ఆమె పార్టీ కార్యకర్తలు, నాయకులు లేరు. వైఎస్ఆర్ అభిమానులు మినహా ప్రత్యేకంగా ఆ పార్టీకి క్యాడర్ లేదు. ఆమె ను నడిపించే నాయకుడు లేడు. గ్రామాల్లో పట్టుమని పదిమంది కార్యకర్తలు లేరు. ఈ క్రమంలో పాలేరు నియోజకవర్గాన్ని ఎంపిక చేసుకున్న షర్మిళ.. గెలుపే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారు. ఆమె ఇప్పటికే ఎవరు ఊహించని విధంగా పాలేరు నియోజకవర్గంలోనే స్థానికంగా ఉండాలని నిర్ణయించి ఖమ్మం రూరల్ మండలంలోని కరుణగిరి వద్ద రెండేకరాల ఖాళీ స్థలంలో ఇంటిని నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఆ తరువాత ఆమె అమెరికా వెళ్లారు. వెళ్తూ వెళ్తూ ఆమె తన వ్యక్తిగత అనుచరుడ్ని నియమించి, ఆయనకు దశదిశ నిర్దేశం చేసి, ఆమె కొన్ని ప్రజలకు చేయూత చేసే కార్యక్రమాలను అప్పగించి వెళ్లారు. తిరిగి ఆమె ఈనెల 21న పాలేరు నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఆమె రావడంతోనే ప్రజల్లోకి వెళ్లేందుకు నిర్ణయించారు. అందులో భాగంగానే ప్రజాకర్షణ పథకాలను(వ్యక్తిగత సహాయం) ఆమె ప్రకటించి, ప్రజలను తన వైపు తిప్పుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికే అందులో కొన్ని పథకాలను ఆమె అమలు చేస్తున్నారు. ఎవరు ఊహించని విధంగా ఆమె చేయూత కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

**మానిఫెస్టో అదుర్స్**

వైఎస్ షర్మిళ పాలేరు ప్రజలను బలోపేతం చేసే నిర్ణయాలు తీసుకుంటున్నారు. పాలేరు నియోజకవర్గం నా అడ్డా అని ప్రకటించిన ఆమె ప్రజలను కూడా స్వంత వారిగా చూడాలని నిర్ణయించుకున్నారు. అందుకే ప్రజలకు చేయూతనందించే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అందుకు గాను రాబోయే ఎన్నికల వరకు కొత్త ప్రజాకర్షణ పథకాలను(వ్యక్తిగత సహాయం) అందించేందుకు ఒక మానిఫెస్టోను తయారు చేసుకున్నట్లు తెలుస్తోంది. ఆ మానిఫెస్టో తెలుసుకుంటే అబ్బో మైండ్ బ్లాక్ కావడం ఖాయం.. ప్రజలందరు అదిరిపోయే, నాయకులు బెదిరిపోయే పథకాలను అమె అమలు చేయబోతున్నట్లు తెలుస్తోంది.. నియోజకవర్గంలో ప్రస్తుతం చనిపోయిన కుటుంబాన్ని రూ.25వేలను అర్థిక చేయూతనందించడం, రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడినవారికి రూ.10వేల ఆర్థిక చేయూత, ప్రమాదంలో వికలాంగులైనవారికి రూ.50వేలు, ఆరోగ్యం బాలేక ఆసుపత్రి పాలైన రూ.10వేలు, ఆడబిడ్డకు పెళ్లైతే రూ.50వేల నుంచి రూ.1లక్ష వరకు, ఆడబిడ్డ గర్భిణి అయితే రూ.10వేలు, ఆడబిడ్డ పుడితే రూ.15వేలు, ఆ ఆడబిడ్డకు ఉచితంగా చదువులు చెప్పించడం, మండలంలోని అద్భుతంగా చదువుతున్న వారిని ప్రోత్సహించేందుకు మండల పస్ట్, జిల్లా పస్ట్, సెకండ్ వచ్చిన వారికి అర్థిక చేయూత, ఆపై చదువులుకు అర్థిక చేయూత లాంటి స్వంత ఖర్చులతో ప్రజలకు అందించనున్నట్లు తెలుస్తోంది.

**నాయకులకు బంఫర్ ఆపర్**

ప్రజల కోసం పథకాలను అందించేందుకు సిద్ధమైన షర్మిళ, వైఎస్ఆర్ టీపీలోకి వచ్చే ఇతర పార్టీల నాయకులకు, ప్రజాప్రతినిధులకు కూడా బంఫర్ ఆపర్ ఇస్తున్నట్ల తెలుస్తోంది.. సర్పంచ్, ఎంపీటీసీలు, వార్డు సభ్యులతో పాటు బలమైన నాయకుడు బీఆర్ఎస్, కాంగ్రెస్, ఇతర పార్టీలు మారిన వారికి కూడా బంఫర్ ఆపర్లు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇదేంత వరకు నిజమో కానీ.బయట మాత్రం విఫరితంగా ప్రచారం జరుగుతోంది.. అయితే వైఎస్ఆర్ టీపీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు నియోజకవర్గంలో ఉన్నకీలక నాయకులు, మండల స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులతో చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. నయానో, బయానో ఇచ్చి పార్టీలో చేర్పించేందుకు మాత్రం చర్చలు జరుగుతున్నట్లుగా సమాచారం. అంతే కాకుండా పార్టీ అధికారంలోకి వచ్చిన, ఎమ్మెల్యే అయిన తరువాత వచ్చే కాంట్రాక్ట్ వర్కులు కొందరికి, సర్పంచ్, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధుల స్వంతఖర్చులతో గెలిపిస్తామని హామినిస్తున్నట్లు సమాచారం.

**ఈనెల 21న పాలేరులో పర్యటన**

వైఎస్ఆర్ టీపీ అధినేత్రి వైఎస్ షర్మిళ ఈనెల 21న పాలేరు నియోజకవర్గంలో పర్యటించనున్నట్లు పార్టీ నాయకులు చెబుతున్నారు. ఇటీవలే పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండలంలో ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసిన అనంతరం కొద్ది రోజుల క్రితం విదేశి పర్యటనకు వెళ్లారు. అనంతరం ఈనెల 16న తెలంగాణకు వచ్చిన అనంతరం ఈనెల 21న పాలేరు నియోజకవర్గంలో పర్యటించి, ముఖ్యనాయకులతో సమావేశం నిర్వహించనున్నారు. అదే రోజున క్యాంఫ్ కార్యాలయాన్ని కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ సమావేశంలో అర్థిక చేయూత, పార్టీలో చేరికలు, పార్టీ భవిష్యత్ కార్యాచరణ, పార్టీలో పంపకాలపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఆ రోజు నుంచి ఎన్నికల వరకు ఒక రకమైన మానిఫెస్టో తయారు చేసి అమలు చేసే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.. మొత్తానికి పాలేరు నియోజకవర్గంలో వైఎస్ షర్మిళ ఒక ట్రెండ్ సృష్టిస్తున్నట్లే తెలుస్తోంది.

## చిన్నారులను ఆశీర్వాదించిన ఎమ్మెల్యే సండ్ర.

**తల్లాడ జనవరి 9 విజయం న్యూస్:**

తల్లాడ మండల పరిధిలోని నారాయణపురం గ్రామానికి చెందిన శీలం శ్రీనివాస రెడ్డి పద్మావతిల కుమారులు రవీంద్ర రెడ్డి –స్వాతి, రాజశేఖర్ రెడ్డి –అనూషల, ఇద్దరి కుమారుల చిన్నారులు అభిరామ్ రెడ్డి, సౌమిత్ రెడ్డిల పుట్టినరోజు వేడుక కార్యక్రమం కు ఆదివారం నారాయణ పురం ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య విచ్చేసి చిన్నారులను ఆశీర్వాదించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో బి.ఆర్.యస్ మండల అధ్యక్షులు రెడ్డం వీరమోహన్ రెడ్డి, వైరా వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ దూపాటి భద్ర రాజు, జోనల్ చైర్మన్స్ దగ్గుల శ్రీనివాస రెడ్డి, కేతినేని చలపతిరావు,బి. ఆర్. యస్ ఉద్యమ నాయకులు బొడ్డు వెంకటేశ్వర రావు, మండల నాయకులు తూము వీర క్రిష్ణ రావు తదితరులు పాల్గొన్నారు.



## హైదరాబాద్ కు బయలు దేరిన ఖమ్మం జర్నలిస్టులు

**భారీగా తరలివెళ్లిన టీయుడబ్ల్యూజే నాయకులు**





(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

హైదరాబాద్ లో జరుగుతున్న టీయుడబ్ల్యూజే రాష్ట్ర మహాసభలకు ఖమ్మం జిల్లా నుంచి భారీగా జర్నలిస్టులు తరలివెళ్లారు. జిల్లా అధ్యక్షుడు ఆకుతోట అధినారాయణ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా నుంచి హైదరాబాద్ కు భారీగా జర్నలిస్టులు బయలుదేరారు. ఖమ్మం జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో డివిజన్ల వారిగా దాదాపు 500 మంది జర్నలిస్టులు రాష్ట్ర మహాసభలకు దండు కదిలింది.జర్నలిస్టులు ఉల్లాసంగా..ఉత్సాహంగా కదం.. కదం ..తొక్కుతూ నేను సైతం అంటూ వివిధ వాహనాల ద్వారా జర్నలిస్టులు హైదరాబాద్ కు ప్రయాణమయ్యారు. జిల్లా అధినాయకత్వం ముందు వరుసలో ఉండి వాహనాల తరలింపులో పూర్తి బాధ్యతలు తీసుకుంటూ ప్రత్యక్షంగా జర్నలిస్టులతో కలిసి బస్సులో బయలుదేరారు. అన్ని నియోజకవర్గాల నుంచి ఆ నియోజకవర్గ బాధ్యుల ఆధ్వర్యంలో తరలివెళ్లారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తమ వంతు ప్రయత్నం చేస్తామని, అతి త్వరలోనే ఇండ్ల స్థలాల సమస్య పరిష్కారం అవుతుందని, అదే విషయాన్ని రాష్ట్ర మహాసభల్లో స్పష్టం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, జిల్లా బాధ్యులు శ్రీనివాస్, సాంబ, విజేత, జానీ, రమేష్, కోటేశ్వరరావు, ఉపేందర్, సంతోష్, గణేష్, ఫయాజ్, బాబు, కిరణ్, ప్రసాద్, జానీ, పాషా తదితరులు హాజరైయ్యారు.

## టియుడబ్ల్యూజే మహాసభకు హాజరైన మణుగూరు పాత్రికేయులు



మణుగూరు జనవరి 08 (విజయం న్యూస్):

ఆదివారం హైదరాబాదులో జరిగిన తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ద్వితీయ రాష్ట్ర మహాసభకు మణుగూరు పాత్రికేయులు హాజరైనారు. టీయూడబ్ల్యూజె (టిజేఎఫ్) మణుగూరు సబ్ డివిజన్ అధ్యక్షులు మాచర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాష్ట్ర జిల్లా నాయకత్వాన్ని కలిశారు. ఈ సందర్భంగా యూనియన్ బలోపేతం పై చర్చించారు యూనియన్ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆకాంక్షించారు ఈ మహాసభకు తరలి వెళ్ళిన వారిలో టి యు డబ్ల్యూ జే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సభ్యులు మందపాటి జగన్నాథరాజు, చామంచుల కృష్ణ, భోగా ఓదేలు, ఎడెల్లి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్స వడ్ల వెంకన్న జన్మ దిన వేడుకలు

## ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే సీతక్క.



**ములుగు జిల్లా ప్రతినిధి జనవరి 08( విజయం న్యూస్):-**
ఏటూరు నాగారం మండల కేంద్రంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్స వడ్ల వెంకన్న 55వ జన్మ దిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి శుభా కాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి పైడాకుల అశోక్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య, ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న,ఏటూరునాగారం మండల అధ్యక్షులు చిటమట రఘు,జిల్లా మైనార్టీ సీనియర్ నాయకులు ఖలీల్ ఖాన్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ చెన్నూరి బాలరాజ్,కన్నాయిగూడెం జడ్పీటీసీ నమ కరణ్ చంద్, కన్నాయిగూడెం మండల అధ్యక్షులు ఎండీ అప్సర్ పాషా,మంగపేట మండల అధ్యక్షులు మైల జయరాం రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి వావిలాల చిన్న ఎల్లయ్య, దేవులపల్లి విజయ్ కుమార్, ఏటూరునాగారం ఉప సర్పంచ్ కర్ల అరుణ ,చిన్నబోయినపెల్లి సర్పంచ్ చేల వినయ్ కుమార్,జిల్లా ఎస్సి సెల్ కార్యదర్శి కొండగొర్ల పోషయ్య,జిల్లా యూత్ కార్యదర్శి ఎండీ గౌస్,జిల్లా యూత్ ఉపాధ్యక్షులు సర్వ అక్షిత్,జిల్లా మైనారిటీ సెల్ సహాయ కార్యదర్శి సయ్యద్ యాకూబ్ పాషా,మండల ప్రజ ప్రతినిధి ముక్కెరలాలయ్య,మహిళా మండల అధ్యక్షులు కట్కూరి రాధికా,ఎస్సి సెల్ మండల అధ్యక్షులు కర్నె సత్యం,టౌన్ అధ్యక్షులు ఎండీ సులేమాన్, వర్కింగ్ టౌన్ అధ్యక్షులు సరికొప్పుల శ్రీనివాస్,మండల కిసాన్ సెల్ అధ్యక్షులు సోదారి రామయ్య,మండల ఉపాధ్యక్షులు ఎండీ రియాజ్,మండల యూత్ అధ్యక్షులు వసంత శ్రీనివాస్,చెల్పాక సర్పంచ్ పలక సుమలత ,చెల్పాక ఉప సర్పంచ్ వసంత పుల్లక్క,కంతనాపెల్లి సర్పంచ్ చంద్రయ్య,టౌన్ యూత్ అధ్యక్షులు బండారు లక్ష్మి తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# కుటుంబ సమేతంగా వనదేవతల ను దర్శించుకున్న దంతెవాడ ఎమ్మెల్యే దేవటి కర్మ



**తాడ్వాయి జనవరి 08 (విజయం న్యూస్):-**
ములుగు జిల్లా తాడ్వాయి మండలం , మేడారం సమ్మక్క సారలమ్మ , గోవిందరాజులు , పగిడిద్దరాజు లను ఆదివారం దర్శించుకున్న ఛత్తీస్గఢ్ రాష్ట్రం దంతెవాడ జిల్లా , నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే దేవటి కర్మ , వారి కుమారుడు దివ్యరాజ్ కర్మ కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు , వారి కూతురు దంతెవాడ జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ సులోచన కర్మ , మేడారం వచ్చిన వీరిని సమ్మక్క సారలమ్మ పూజారులు , ఎండోమెంట్ అధికారులు సిబ్బందితో డోలు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. సమ్మక్క సారలమ్మ గోవిందరాజులు , పగిడిద్దరాజు , లకు బంగారం (బెల్లం) , పసుపు,కుంకుమ,చీరె సారే,కొబ్బరికాయలు , అమ్మవార్లకు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పూజారులు ఎండోమెంట్ అధికారులు అమ్మవార్ల కండువాలతో సన్మానించి ప్రసాదం అందించారు. అనంతరం జంపన్న వాగు , ఆదివాసి మ్యూజియం , చిలుకలగుట్ట ను కుటుంబ సమేతంగా సందర్శించారు.

# కందాళ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**తిరుమలాయపాలెం, జనవరి 8 (విజయం న్యూస్)**
తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు ముందుగా గ్రామంలో మహిళలు కోలాటం నృత్యాలతో స్వాగతం పలికారు అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలకి, అభిమానులకి స్వీట్లు మిఠాయిలు పంచారు అనంతరం కందాల ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి పేదవారికి ఉచిత వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో అనుభవజ్ఞులైన ప్రసూన ఆసుపత్రి వైద్యులు డాక్టర్ కిషోర్ కుమార్ రెడ్డి,ఎమ్మెస్, ఎం సి హెచ్, యూరాలజీ,డాక్టర్ టి అరుణ్ సింగ్,ఎండి డిఎం గ్యాస్ట్రో, డాక్టర్ రమేష్ కళ్యాణపు,ఎంబీబీఎస్, ఎమ్మెస్, డాక్టర్ జి సాయి చంద్,ఎమ్మెస్ జనరల్, డాక్టర్ జి శశివర్ధన్ ఎన్.డి, డి ఎన్ కార్డియాలజీ, డాక్టర్ కె వి ఎస్ చౌహాన్ ఎండి, ఎనస్తీసియా అండ్ క్రిటికల్ కేర్, డాక్టర్ ఏకేవీ రామన్, ఎండి జనరల్ మెడిసిన్,చే జిల్లా ప్రజా పరిషత్ ఉన్నతపాఠశాల సుబ్లేడు గ్రామంలో నిర్వహించామన్నారు. అలాగే పదవ తరగతి విద్యార్థులు అదనపు క్లాసులకు హాజరవుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఉదయం, సాయంత్రము వారికి కావలసినటువంటి ఆహారపదార్థాలను, స్నాక్స్ కొరకు సహాయాన్ని అందజేస్తామని హామీ ఇచ్చారు విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు ఈ కార్యక్రమంలో తిరుమలాయపాలెం డిసిసిబి డైరెక్టర్ చావా వేణుగోపాలకృష్ణ, ఏలు వారి గూడెం సర్పంచ్ దేవవరం దేవేందర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భాష బోయిన వీరన్న, రూరల్ మండలం బిఆర్ఎస్ అధ్యక్షులు బెల్లం వేణు, చంద్రు తండ సర్పంచ్ బోడా మంచా నాయక్,ఎంపీటీసీ నంద నాయక్, సుబ్లేడు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చామకూరి పార్థసారథి, ఎస్ఎంసి చైర్మన్ కామల్ల వీరయ్య, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పోలే పొంగు రామ చంద్రు, గ్రామ కార్యదర్శి బండారు ఉపేందర్, గ్రామ రైతు కన్వీనర్ భూక్య నాగేశ్వరావు, మండల రైతు సమితి సభ్యులు వనవాసం వెంకట్రెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు పోలే పొంగు మల్లయ్య పలు గ్రామాల సర్పంచ్, ఎంపీటీసీలు, టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# గుండెపోటుతో హఠాన్మరణం చెందిన గజ్జి మల్లిఖార్జున్ మరణం బాధాకరం.

## భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క ..



**ములుగు జిల్లా ప్రతినిధి జనవరి 08 (విజయం న్యూస్):-**
గోవిందరావుపేట మండల పస్రా గ్రామానికి చెందిన గజ్జి మల్లిఖార్జున్ అను వ్యక్తి గుండెపోటుతో మరణించగా వారి భౌతిక కాయానికి ఏఐసీసీ జాతీయ మహిళ ప్రధాన కార్యదర్శి మరియు ములుగు ఎమ్మెల్యే దనసరి సీతక్క పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి పైడాకుల అశోక్ పటేల్, సహకార సంఘ అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, ఎస్.సి.సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, మాజీ మండల అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ ముద్దబోయిన రాము, పంగ శ్రీను, పత్రి మధు తదితర నాయకులు పాల్గొన్నారు.

# భవాని లింగమంతుల జాతరకు నూతన కమీటీ ఎన్నిక.



**అశ్వాపురం, జనవరి 8, (విజయం న్యూస్)**
అధ్యక్షుడిగా లంకెల రమేష్ యాదవ్మండలంలోని రేగులగండి గ్రామంలో ప్రతి రెండు సంవత్సరాలకు జరిగే శ్రీ భవాని లింగమంతుల జాతర కమిటీని ఆదివారం మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడు గా లంకెల రమేష్ యాదవ్ , ప్రధాన కార్యదర్శిగా గంటా గోవర్ధన్, ఉపాధ్యక్షులుగా కడారి నగేష్, కందుల వెంకన్న, చింతల వెంకట్, కార్యదర్శులుగా దావ వీరస్వామి, రమేష్, బొల్లం వలరాజు, కోశాధికారిగా తోట శేషయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి సహాయం.

**అశ్వాపురం, జనవరి 8, (విజయం న్యూస్)**
మండలంలోని ఎలకలగూడెం గ్రామానికి చెందిన నిరుపేద గిరిజనడు కలేటి నాగేశ్వరావు పూరిల్లు ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఇంట్లోని పత్తి బస్తాలు, 50వేలు నగదు పూర్తిగా దగ్ధం అయి కట్టుబట్టలతో మిగిలారు. మణుగూరు పట్టణానికి చెందిన జనం కోసం మనం అనే స్వచ్ఛంద సంస్థ వారు స్పందించి ఇల్లు కాలిపోయిన కలేటి నాగేశ్వరరావుకు ఆదివారం5వేల రూపాయలు నగదు, వంట పాత్రలు, దుప్పట్లు అందించారు. భద్రాచలం పట్టణానికి చెందిన దుర్గా స్వీట్స్ అధినేత బిర్రు సుధాకర్ దంపతులు 50కేజీల బియ్యం సహాయం గా అందించారు. అలాగే ఆదివాసి మండల జాక్ సభ్యులు 50 కేజీల బియ్యం రూ 5000 అందించారు. ఈ కార్యక్రమం లో జనం కోసం మనం స్వచ్ఛంద సంస్థ సభ్యులు బిర్రు సుధాకర్, చెన్నబోయిన గురు ప్రసాద్, గద్దల అనిల్, శ్రీనివాస్ మండల ఆదివాసి జాక్ అధ్యక్షులు కుంజా రామారావు, పీసా అధ్యక్షుడు చాప ముత్తయ్య, సర్పంచులు కలేటి నరసింహారావు, బట్ట సత్యనారాయణ, మడకం సాదు, బోర్ర శీను, కోరం రామారావు, పాయం సర్వే రావు, బండ్ల సూరిబాబు, తంగెళ్ల భద్రయ్య, బుర్కా అశోక్ తదితరులు పాల్గున్నారు.




# గురుకుల ఉపాధ్యాయురాలు మృతి



**ఏన్కూరు, జనవరి 8 (విజయం న్యూస్)**
ఏన్కూర్ లోని బాలుర గురుకుల విద్యాలయంలో ఉపాధ్యాయురాలు పనిచేస్తున్న నజీమా పర్వీన్ (46) శనివారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె 2018 నుంచి ఈ విద్యాలయంలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు విధులు నిర్వహిస్తున్నారు. ఈ విద్యాలయానికి ఇన్చార్జి ప్రిన్సిపాల్ గా ఏటీపీ గా విధులను సమర్థవంతంగా విధులను నిర్వహించి పాఠశాల అభివృద్ధికి కృషి చేశారు. ఆమె మృతి పట్ల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తమ సంతాపం వ్యక్తం చేశారు.

# ఆర్ఎంపీ వైద్యుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి



**కామేపల్లి జనవరి 08 (విజయం న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్ఎంపి వైద్యుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ గ్రామీణ వైద్యుల సహాయక సంఘం జిల్లా అధ్యక్షులు బివిఆర్ అన్నారు. మండల పరిధిలోని కొత్త లింగాల గ్రామంలో ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ నందు ఆదివారం కామేపల్లి మండల 23వ మహాసభ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు బందెల నాగేశ్వరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలువురు వక్తలు వివిధ అంశాలపై ప్రసంగించారు. ఈ సందర్భంగా బివిఆర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అనేక సంవత్సరాల నుండి గ్రామీణ వైద్యులు ప్రజలకు సేవలు అందిస్తున్నారని వారి సేవలను గుర్తించి ప్రభుత్వం ఆదుకోవడంలో విఫలం చెందిందని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక సంవత్సరాలుగా పోరాటాలు నిర్వహిస్తున్న ప్రభుత్వాలు తమ సమస్యలను పరిష్కరించడంలో విఫలం చెందాలని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతంలో అనేక సమస్యలతో ఆర్ఎంపీలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఆర్ఎంపీ లు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తున్నారని వారి సేవలను గుర్తించి ప్రభుత్వం నెలవారి వేతనాలు అందించాలని డిమాండ్ చేశారు. ప్రతి ఆర్ఎంపీ కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చి ఆదుకోవాలని, దళిత ఆర్ఎంపి లకు దళిత బంధులో అవకాశం కల్పించి దళిత బంధు అందించాలని డిమాండ్ చేశారు.అనంతరం మండల కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రైవేట్ ఆస్పత్రి నుండి వైద్యులు, పీఆర్వోలు తమ ఆసుపత్రిలో అందిస్తున్న సేవలపై వివరించారు.శ్రావణి హాస్పిటల్ నుండి డాక్టర్ శ్రావణి హాజరై మహిళలకు అందిస్తున్న సేవలపై వివరించారు. ప్రతి ఒక్కరు తమ ఆసుపత్రికి తోడ్పాటును అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చారి, జిల్లా కోశాధికారి అమృత రావు, జిల్లా నాయకులు ధారా సుందర్ రావు మండల ప్రధాన కార్యదర్శి మహబూబ్ రెడ్డి,రమేష్ శ్రీనివాస్,నరసింహారావు, ఉపేందర్,వెంకన్న, కోండల్ వివిధ ప్రవేట్ ఆసుపత్రి పీఆర్వోలు తెల్లబోయిన సురేష్,పెరుగు రాము,హరి,వెంకటగౌడ్, మండల గ్రామీణ వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారికి మంత్రి పువ్వాడ నివాళులు..

**ప్రభుత్వం తరుపున కుటుంబంలో ఒకరికి స్వయం ఉపాధి క్రింద సబ్సిడీ లోన్.**

**ఒక్కో కుటుంబానికి రూ. 25 వేలు తక్షణ ఆర్ధిక సహాయం ప్రకటించిన మంత్రి పువ్వాడ.**









**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**
హైదరాబాద్-విజయవాడ 65వ జాతీయ రహదారిపై కట్టంగూరు శివారులో ఎరసానిగూడెం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఖమ్మం ఖిల్లా కు చెందిన ముగ్గురు యువకులు అక్కడిక్కడే మృతి చెందగా మరో నలుగురికి గాయాలు అయ్యాయి. విషయం తెలుసుకున్న మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు మృతులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆదివారం ఖిల్లా లోని వారి ఇళ్ళకు వెళ్ళి వారి కుటుంబాలను కలిసి ఓదార్చారు. ప్రమాదం జరిగిన తీరు వివరాలను అడిగి తేలుసుకున్నరు. దురదృష్టశాత్తూ ప్రమాదంలో మృతి చెందిన ఎండి ఇద్దాక్ (21) ఎస్ కే.సమీర్ (21), ఎస్ కే.యాసీన్ (18)కు తన నివాళుర్పించారు. చిన్న వయసులో ఆయా యువకులు ప్రాణాలు కోల్పోవడం విచారకారమన్నారు. ఆయా కుటుంబాలను ఆదుకుంటామని అన్నారు. మృతులంతా కడు పేదవారి కావడంతో వ్యక్తిగతంగా తక్షణ సహాయం క్రింద ఒక్కో కుటుంబానికి రూ.25 వేలు, మొత్తం మూడు కుటుంబాలకు రూ 75 వేల ఆర్ధిక సహాయంను ప్రకటించారు. ఆయా నగదును తన పీఏ సీహెచ్ రవికిరణ్ చేతుల మీదుగా ఆయా కుటుంబాలకు అందజేశారు. వారి వెంట సుడా చైర్మన్ విజయ్ కుమార్, వెంట కార్పొరేటర్ అలియా షౌకత్ అలీ, ఖమర్, తాజ్ఉద్దీన్, తౌసిఫ్, అక్మల్ అలీ, జిలానీ, కాఫిల్, ఇసాక్, ఇజార్, జియాఉద్దీన్, అఫ్సర్, వసీం, సలీం తదితరులు ఉన్నారు.

# రోడ్డు ప్రమాద ఘటన పట్లనామ విచారం

**మృతులకు సంతాపం**



**ఖమ్మం, జనవరి 8(విజయంన్యూస్):**
నల్గొండ జిల్లా కట్టంగూరు సమీపంలోని ఎరసానిగూడెం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఖమ్మం ఖిల్లా కు చెందిన ముగ్గురు యువకులు దుర్మరణం చెందడంతో పాటు మరో నలుగురికి గాయాలు కావడం పట్ల బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఆదివారం ఒక ప్రకటనలో తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఎంపీ నామ ఘటనపై ఆరా తీసి, సమాచారం తెలుసుకొని, బాధపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మృతులకు తన ప్రగాఢ సంతాపం తెలిపి, మృతుల కుటుంబాలకు తన సానుభూతిని తెలిపారు.మృతులు ఖమ్మం ఖిల్లాకు చెందిన వారని తెలిసి, ఆందోళనకు గురయ్యారు. మృతులు ఎస్.కె.యాసీన్ (18) ఎండి ఇద్దాక్ (21) ఎస్ కె.సమీర్ (21)లకు నామ నివాళుర్పించారు. చిన్న వయసులో యువకులు ప్రాణాలు కోల్పోవడం పట్ల నామ విచారం వ్యక్తం చేశారు.

# పరామర్శలు - పలకరింపులు





**ఏన్కూరు, జనవరి 8 (విజయం న్యూస్)**
మండలంలోని రేపల్లెవాడ గ్రామంలో ఆదివారం వైరా ఎమ్మెల్యే రాములు నాయక్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చంద్రావతి వేరువేరుగా పర్యటించి మృతుల కుటుంబాలను పరామర్శించారు. ఆ గ్రామంలో ఇటీవల చనిపోయిన వల్లభనేని అప్పారావు దశ దిన కర్మలో పాల్గొని అప్పారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదే గ్రామంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న పృథ్వీరాజ్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో బిఆర్ఎస్ మండల నాయకులు పాల్గొన్నారు.

# బాగా చదువుకో తల్లి..చిన్నారితో ఎమ్మెల్యే



**ఏన్కూరు, జనవరి 8 (విజయం న్యూస్)**
బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలి తల్లి అంటూ ఓ చిన్నారిని ఎమ్మెల్యే రాములు నాయక్ ఆశీర్వదించారు. మండల పరిధిలోని రేపల్లెవాడ గ్రామానికి వెళ్ళినప్పుడు ఓ చిన్నారి కనిపించడంతో ఎమ్మెల్యే రాములు నాయక్ ఆ చిన్నారితో కొంచెం సేపు ముచ్చటించారు. నీ పేరు ఏమిటి, ఎక్కడ చదువుతున్నావు, ఏ తరగతి చదువుతున్నావు అంటూ ప్రశ్నించారు. ఆ చిన్నారి సమాధానాలు చెప్పడంతో బాగా చదువుకోని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. చదువుతోనే సమాజం ప్రగతి చెందుతుందన్నారు. ఎమ్మెల్యే వెంట సర్పంచులు విజయ కుమారి, శివ, మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్, రైతుబంధు మండల కన్వీనర్ మేడ ధర్మారావు, ఏఎంసీ మాజీ చైర్మన్ లాలు నాయక్, ఎంపీటీసీ లక్మ నాయక్, భూక్యా బాలాజీ, వెంకటేశ్వర రాజు, వీర భద్రం, సీతారాములు, నరేందర్, సత్యనారాయణ లతోపాటు పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని యువకుడి ఆత్మహత్య



**ఏన్కూరు, జనవరి 8 (విజయం న్యూస్)**
ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఇది. స్థానిక పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని రేపల్లెవాడ గ్రామానికి చెందిన పృథ్వీరాజ్ (24) అనే యువకుడు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పృథ్వీరాజ్ తాగుడుకు బానిస అయ్యాడు. ఈ క్రమంలో మద్యం తాగిన పృథ్వీరాజ్ శనివారం రాత్రి ఇంట్లో ఫ్యాన్ కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై సాయికుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# హాత్ సే హాత్ విజయవంతం చేయండి

## కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్
## సంజీవ రెడ్డి భవనంలో ముఖ్య నాయకులతో సమావేశం

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

ఈ నెల 26 నుంచి నిర్వహించనున్న హాత్ సే హాత్ జోడో ను విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ కాంగ్రెస్ నాయకులకు పిలుపునిచ్చారు. టీపీసీసీ, సీఎల్పీ ఆదేశాల మేరకు ఆదివారం సంజీవ రెడ్డి భవనం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో పిసిసి సభ్యులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, పట్టణ, మండల,బ్లాక్ స్థాయి కాంగ్రెస్ అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలను గాలికి వదిలేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారం కోసం పాకులాడుతున్నాయని మండి పడ్డారు. కేంద్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలకు 15 ఫైనన్స్ కమిషన్ ద్వారా ఇచ్చిన 35 వేల కోట్ల రూపాయల నిధులను రాష్ట్ర ప్రభుత్వం దొంగ చాటుగా వేరే అకౌంట్లకు బదిలీ చేసి గ్రామపంచాయతీల అభివృద్ధిని అడ్డుకుంటుందఅన్నారు. స్థానిక సంస్థలు అభివృద్ధి చెందాలని లక్ష్యంగా ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో రోజ్ గార్ యోజన పేరుతో ఒక పతకం తీసుకువచ్చిందని అందుకు అనుగుణంగా నిధులు కేటాయిస్తూ వస్తుందని అన్నారు.నేడు పాలకులు గ్రామ పంచాయతీల అభివృద్ధికి సంబంధించిన అన్ని పథకాలను నీరుగారుస్తూ నిధులను పక్కదారి మల్లిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో రైతు ఆత్మహత్యలే అనుకుంటే సర్పంచుల ఆత్మహత్యలూ పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. చేయించిన పనికి డబ్బులు రాక అప్పుల ఊబిలో కూరుకపోయి సర్పంచులు ఆత్మహత్యకు పాల్పడుతున్నారని విమర్శించారు. వీటన్నిటిని ప్రశ్నించడానికి ప్రధాన ప్రతిపక్ష పార్టీ అయిన కాంగ్రెస్ ముందుకు వస్తే అక్రమ కేసుల పేరుతో వేధిస్తున్నారని మండిపడ్డారు. యావత్ తెలంగాణ సమాజం సమస్యలపై జనవరి 26 నుండి హాత్ సే హాత్ జోడో పేరుతో నిరసనలు చేపట్టనున్నామని సర్పంచులందరూ బయటికి వచ్చి తమ ఘోడును ఈ రాష్ట్ర ప్రభుత్వానికి తెలిసేలా గర్జించాలని పిలుపునిచ్చారు.కింది స్థాయి నుండి ప్రతి కాంగ్రెస్ నాయకుడు ప్రజా సమస్యలపై పోరాడాలని హాత్ సే హాత్ జొడో తో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వణుకు పుట్టాలని నాయకులకు



సూచించారు. ప్రతి మండల నాయకులు తన మండలంలో ప్రతి గడపా తట్టాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు పుచ్చకాయల వీరభద్రం,మహ్మద్ జావేద్, బైరు మనోహర్ రెడ్డి, మాళోత్ రాందాస్ నాయక్, శీలం ప్రతాపరెడ్డి, జిల్లా యవజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య,జిల్లా యస్ సి సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య, ఖమ్మం నియోజకవర్గ ఏ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్, సత్తుపల్లి నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోళ్ళ అప్పారావు, మధిర నియోజకవర్గ ఏఅండ్ బీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు, కన్నెబోయిన గోపి యాదవ్, వైరా నియోజకవర్గ ఏ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నున్నా కృష్ణయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కళ్ళెం వెంకటరెడ్డి, ,మట్టె గురవయ్య, అంబటి వెంకటేశ్వరరావు, వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, కొమ్మినేని రమేష్, స్వర్ణ నరేందర్, తలారి చంద్రప్రకాష్, బొడ్డు కృష్ణయ్య, కాపా సుధాకర్, పెద్దబోయిన దుర్గాప్రసాద్, శివవేణు, కాసర చంద్రశేఖర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సల్మాన్ రాజు, ఎదునూరి సీతారాము, మంగీలాల్ నాయక్, అనుమోలు కృష్ణారావు, బండారు నరసింహారావు పాల్గొన్నారు.



# ఆశాల సేవలు మరువలేనివి..మంత్రి పువ్వాడ.



(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

ప్రభుత్వ కార్యక్రమాల అమలులో ఆశా వర్కర్‌లు అందిస్తున్న సేవలు ఎనలేనివని, వారు అందిస్తున్న సేవలు మరువలేనివని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. బీఆర్ఎస్ కేవీ యూనియన్ అధ్వర్యంలో గ్రామీణ ఆరోగ్య కార్యకర్తల సంఘం (ఆశా) ఖమ్మం జిల్లా 3వ మహా సభకు వీడీవోఎస్ కాలని లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ సభకు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. ప్రజలకు ఆశాలు అందిస్తున్న సేవలు మరువలేనివి, సొంత అక్క గా చెల్లిగా ప్రభుత్వం అందిస్తున్న అనేక పథకాలు ఆయా ఇంటింటికి అందిస్తు వారి ఆరోగ్యాన్ని సంరక్షిస్తున్నారని అన్నారు. ముఖ్యంగా కొవిడ్ కాలంలో మీరు అందించిన సేవలు మరువలేనివి, మీరు లేకుంటే కొవిడ్ క్లిష్ట పరిస్థితుల్లో లక్షల మంది ప్రాణాలను కాపాడి ఆశాల సేవలు యావత్ దేశానికి ఆదర్శంగా నిలిచాయని అన్నారు. పేద ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలను మరింత చేరువ చేసేందుకు ప్రభుత్వం అనేక చర్యలను చేపట్టిందని చెప్పారు. కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రులను ఆధునీకరిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా పరీక్షలు, మందులు అందజేయబడుతున్నాయని, ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంతే కాకుండా పేదలు అత్యధికంగా నివసించే బస్తీ లలో బస్తీ దవాఖానలను ఏర్పాటు చేసి పేదల ముంగిటికి ప్రభుత్వ వైద్య సేవలు తీసుకొచ్చినట్లు చెప్పారు. ఇందులో కూడ సూమారు 56 రకాల పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తారని తెలిపారు. ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి కేవలం పరీక్షలు కోసం వేలాది రూపాయాలు ఖర్చు చేయాల్సి వస్తుందని, పేదలకు ఉచితంగా కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం అందిస్తున్నామని అన్నారు. పేద, మధ్య తరగతి ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని కోట్లాది రూపాయాల వ్యయంతో అత్యాధునిక ప రికరాలను ప్రజలకు అందుబాటులోకి తెచ్చినట్లు వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాల అమలు లో స్మార్ట్ ఫోన్‌లు ఆశా వర్కర్‌లకు ఎంతో ఉపయోగపడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ కేవి రాష్ట్ర నాయకులు రాంబాబు, జిల్లా అధ్యక్షురాలు కరుణ, నాయకులు పాల్వంచ కృష్ణా, పాషా తదితరులు ఉన్నారు.

# నియోజక ఇంచార్జ్ నియామకాన్ని రద్దు చెయ్యాలి.

అశ్వాపురం, జనవరి 8,(విజయం న్యూస్)

మండల కేంద్రంలో టీడీపీ పార్టీ మండల అధ్యక్షులు తుళ్ళూరి ప్రకాష్ రావు అధ్యక్షతన ఆదివారం అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పినపాక తెలుగుదేశం పార్టీ నియోజక వర్గ ఇంచార్జ్ నియామకం పార్టీ విధి విధానాలకు విరుద్ధంగా, అర్హత లేని, సమర్థత లేని వారిని ఏకపక్షంగా నియమించటాన్ని నిరసిస్తూ ఇంచార్జ్ నియామకాన్ని వెంటనే రద్దుచేసి పినపాక నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీని కాపాడాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ తీర్మాన లెటర్ ను తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి పంపడం జరిగిందని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ తుళ్ళూరి గంగా భవాని ,సీనియర్ నాయకుడు కూరపాటి చలపతి రావు, సాయిన్ని సంపత్ కుమార్, కొర్లకుంట నరేష్, మల్లెల నరసింహారావు,నంబూరి జానకిరామయ్య, వాసు, మహిళా నాయకురాలు కే పద్మ, తుళ్ళూరి రమేష్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# పేద వృద్ధులకు వితంతువులకు దుప్పట్లు పంపిణీ



ఖమ్మం జనవరి విజయం న్యూస్

ఖమ్మం అర్బన్ మండలం టేకులపల్లి ఖమ్మం కరుణ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో 2023 నూతన సంవత్సర సందర్భంగా ఆదివారం వైరా మండలం పాలడుగు గ్రామంలో పాస్టర్ ఎం డేవిడ్ రాజు సంఘంలో ఉన్నటువంటి వృద్ధులకు వితంతువులకు పేదవారికి దుప్పట్లు ఉచితంగా పంపిణీ చేసారు. ఈ సందర్భంగా కరుణ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ కొమ్ము బాబురావు మాట్లాడుతూ ఈ2023 నూతన సంవత్సరం సందర్భంగా వృద్ధులకు వితంతువులకు పేదవారికి దుప్పట్లు పంపిణీ చేయటం చాలా సంతోషకరం అని అన్నారు. మదర్ తెరిసా చెప్పినట్లుగా 100 మందికి ఆహారం పెట్టలేకపోయినా కనీసం ఒక్కరికైనా పెట్టాలని అన్నారు.

# ఎంపీ నామ పరామర్శ



ఖమ్మం, జనవరి 8(విజయంన్యూస్):

ఖమ్మం నెహ్రూ నగర్ లో నివాసం ఉంటున్న ఆర్ అండ్ బి ఇఇ శ్యాంప్రసాద్ తల్లిగారు ఇటీవల మృతి చెందారు.విషయం తెలుసుకున్న ఎంపీ నామ ఈ రోజు వారి ఇంటికి వెళ్లి ఇఇ మాతృమూర్తి చిత్ర పటానికి పూలమాల వేసి, శ్రద్ధాంజలి ఘటించి, సంతాపం తెలిపారు.కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చి వారికి ధైర్యం చెప్పి, సానుభూతి తెలిపారు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. కార్యక్రమంలో రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, టెలికాం సలహా మండలి సభ్యులు ఉప్పునూతల నాగేశ్వరరావు , మిక్కిలినేని నరేంద్ర , వాకదాని కోటేశ్వరరావు, నామ సేవా సమితి నాయకులు పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు, రేగళ్ల కృష్ణ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఈఈ శ్యాంప్రసాద్ ను పరామర్శించిన తుమ్మల నాగేశ్వరరావు



ఖమ్మం, జనవరి 8(విజయంన్యూస్):

ఖమ్మం నెహ్రూ నగర్ లో నివాసం ఉంటున్న ఆర్ అండ్ బి ఈఈ శ్యాంప్రసాద్ తల్లి ఇటీవల మృతి చెందారు.విషయం తెలుసుకున్న మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం వారి ఇంటికి వెళ్లి ఈఈ మాతృమూర్తి చిత్ర పటానికి పూలమాల వేసి, శ్రద్ధాంజలి ఘటించి, సంతాపం తెలిపారు.కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చి వారికి ధైర్యం చెప్పి, సానుభూతి తెలిపారు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. కార్యక్రమంలో రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, సాధు రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

vijayam_daily vijayam_telugu vijayam_news విజయం

# కూసుమంచిలో షర్మిల పీఏ నంద్యాల రవీందర్ రెడ్డి కి సన్మానం

(కూసుమంచి-విజయంన్యూస్)

ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం ముత్యాల గూడెం గ్రామంలో వైయస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల వ్యక్తిగత సహాయకులు నంద్యాల రవీందర్ రెడ్డిని జగనన్న చేయూత ట్రస్ట్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ పూడుగు సుధాకర్ సన్మానించారు. అలాగే పాలేరు నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుపులేటి సైదులు, కూసుమంచి మండలం అధ్యక్షులు వై వి రెడ్డిని కూడా వారితో పాటు శాలువాతో సన్మానించారు. వచ్చే ఎన్నికలలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అభ్యర్థి షర్మిల గెలుపుకు తాము శక్తివంచన లేకుండా కృషి చేస్తామని నాయకులు, కార్యకర్తలు అన్నారు. రవీందర్ రెడ్డి మాట్లాడుతూ... కేసీఆర్ తో తెలంగాణ ప్రజలకు ఎటువంటి న్యాయం జరగలేదని అన్నారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ఒక్క మాట కూడా నిలబెట్టుకోలేదని అన్నారు . రుణమాఫీ దగ్గర నుంచి ఇంటికో ఉద్యోగం వరకు ప్రతి మాట మోసమే అని విమర్శించారు. ఉద్యోగాలు లేవు, నోటిఫికేషన్ లేవు అంటే హమాలి పని చేసుకోండని కేసీఆర్ అంటున్నారని ఆయన అన్నారు. పెద్ద కొడుకు అని చెప్పిన కేసీఆర్ ఇంట్లో ఒకరికే పెన్షన్ ఇస్తున్నారని విమర్శించారు. ఒకరు బతకండి, ఒకరు చావండి అని చెప్తున్నారన్నారు. వైఎస్ఆర్ హయాంలో రేషన్ కింద నిత్యావసర వస్తువులు ఇచ్చేవారని, ఇప్పుడు దొడ్డు బియ్యం ఇస్తూ సీఎం కేసీఆర్ గొప్పలు చెప్పుకుంటున్నారన్నారు. వెల్ఫేర్ హాస్టళ్లలో పురుగులు పట్టిన అన్నం పెడుతున్నారని మండిపడ్డారు. పెట్రోల్, గ్యాస్, డీజిల్ ధరలు భారీగా పెంచేశారని నంద్యాల రవీందర్ రెడ్డి ఆరోపించారు. వంట సరుకులు పెంచి



మహిళల ఉసురు పోసుకుంటున్నారన్నారు. వైఎస్ఆర్ ఉన్నప్పుడు గ్యాస్ సిలిండర్ పై 50 రూపాయలు పెరిగితే ప్రభుత్వం భరించేలా చేశారన్నారు. నాయకుడు అంటే వైఎస్ఆర్ అని ఆయన చెప్పారు. బతికినంత కాలం ప్రజల కోసమే బతికారని, ప్రజల కోసమే చనిపోయారన్నారు. ఇప్పుడు ప్రజల పక్షాన కొట్లాడే పార్టీ లేనే లేదన్నారు. 8 ఏళ్లుగా కేసీఅర్ ను ప్రశ్నించే పార్టీ లేకుండా పోయిందని స్పష్టం చేశారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు సైతం ప్రజలను మోసం చేశాయన్నారు. ప్రజల కోసం ప్రజల పక్షాన నిలబడటం కోసం వైఎస్ఆర్ టీపీ పార్టీ రాజన్న కూతురు షర్మిలమ్మ పెట్టిందన్నారు. వైఎస్సార్ సంక్షేమ పాలన ప్రతి గడపకు షర్మిల అందిస్తారని ఆయన అన్నారు .ఈ కార్యక్రమంలోబానోత్ ఉపేందర్ ,కిషోర్,నాగేశ్వరావు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 12న ఖమ్మంకు సీఎం కేసీఆర్ రాకా

**12న భద్రాద్రికొత్తగూడెం కలెక్టర్ కార్యాలయం ప్రారంభం**

**18 ఖమ్మం కలెక్టర్ కార్యాలయంను ప్రారంభించనున్న సీఎం కేసీఆర్ ప్రకటన విడుదల చేసిన సీఎంవో కార్యాలయం..**

**ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు**



(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు త్వరలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారు. ఈ మేరకు సీఎంవో కార్యాలయం నుంచి అధికారికంగా ప్రకటన విడుదలైంది. కోట్ల విలువ చేసి నూతనంగా సమీకృత జిల్లా కలెక్టరేట్లను నిర్మాణం చేశారు. ఎన్నో అంగులతో అత్యాధ్భుతంగా ఈ భవనాలను నిర్మాణం చేశారు. ఆ భవనాల నిర్మాణ పనులు షరవేగంగా పూర్తి చేసుకోవడం జరిగింది. ఇప్పటికే మహుబూబాబాద్, భద్రాద్రికొత్తగూడెం కలెక్టరేట్ల భవనాలు నిర్మాణం పూర్తి కాగా గత రెండు నెలల క్రితమే వాటిని ప్రారంభించాల్సి ఉంది. కానీ సీఎం పర్యటన ఖరారు కాకపోవడం, ఆయన బీజీగా ఉండటంతో అవి ప్రారంభించకుండా వాయిదాపడ్డాయి. అయితే ఖమ్మం కలెక్టరేట్ భవన నిర్మాణ పనులు పూర్తైన సందర్భంగా సీఎం కేసీఆర్ పర్యటన ఖారారైంది. ముఖ్యమంత్రి కె. చంద్ర శేఖర్ రావు చేతులమీదుగా



జనవరి నెలలో నూతనంగా మరో 3 సమీకృత జిల్లా కలెక్టరేట్లు ప్రారంభం కానున్నాయి. జనవరి 12 వ తేదీన ఉదయం మహబూబాబాద్ జిల్లా నూతన కలెక్టరేట్ ను సీఎం కేసిఆర్ ప్రారంభించనున్నారు. అదేరోజు (జనవరి 12) మధ్యాహ్నం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కలెక్టర్ కార్యాలయాన్ని సీఎం కేసిఆర్ ప్రారంభిస్తారు. భద్రాద్రి కలెక్టరేట్ గ్రౌండ్ సమీపంలో బహిరంగ సభలో హాజరుకానున్నారు. అనంతరం తిరిగి హైదరాబాద్ కు వెళ్లనున్నారు. సంక్రాంతి పండుగ తర్వాత జనవరి 18 వ తేదీన ఖమ్మం జిల్లా నూతన సమీకృత జిల్లా కలెక్టరు కార్యాలయాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారు. దీంతో పాటు మరికొన్ని శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

కలెక్టరేట్ లను పరిశీలించని కలెక్టర్లు,సీపీ అధికారులు

సీఎం పర్యటన ఖరారైన నేపథ్యంలో భద్రాద్రికొత్తగూడెం కలెక్టర్ అనుదీఫ్, సంబంధిత అధికారులు ఆదివారం రాత్రి అకస్మీకంగా పరిశీలించారు. అక్కడ మిగిలిపోయిన పనులను వారు పరిశీలించారు. త్వరగా చిన్నచిన్న పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే ఖమ్మం కలెక్టర్ కార్యాలయంను ఖమ్మం సీపీ విష్ణు ఎస్.వారియర్, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ తదితరులు పరిశీలించారు. అక్కడ పనుల ఏర్పాట్లను పరిశీలంచి తగు ఏర్పాట్ల గురించి చర్చించారు. సోమవారం మరోసారి పరిశీలించే అవకాశం ఉంది.

# మృతుల కుటుంబాలకు వైఎస్ షర్మిళ అర్థిక చేయూత

(కూసుమంచి-విజయంన్యూస్)

పాలేరు నియోజకవర్గంలో పలు మండలాల్లో ఇటీవలే మరణించిన పలువురి మృతుల కుటుంబాలకు వైఎస్ షర్మిళ అర్థిక చేయూతనందించారు. ఈ మేరకు ఆదివారం తన వ్యక్తిగత అనుచరుడు నంద్యాల రవీందరెడ్డి, పార్టీ నాయకులు ఇంటింటికి తిరిగి వారి కుటుంబాలను పరామర్శించి అర్థిక సహాయం చేశారు. కూసుమంచి మండల కేంద్రంలో అనారోగ్యం కారణాలతో మరణించిన గుండా సుశీలమ్మ భర్త గుండా వీరారెడ్డి (లేటు) కుటుంబాన్ని పరామర్శించారు. వారి కుటుంబానికి రూ.25వేలను అందించారు. పాలేరు గ్రామంలో రోడ్డు ప్రమాదానికి గురైన నునవత్ నవీన్ పరామర్శించారు. వారి కొంత సహాయం అందించారు. పాలేరు గ్రామంలో ఇటీవల మరణించిన జంగా నరసమ్మ కుటుంబాన్ని పరామర్శించగా, ముత్యాల గూడెం గ్రామంలో ఇటీవల మరణించిన బోల్లికొండ వెంకన్న కుటుంబానికి పరామర్శించి కుటుంబానికి వారికి చేరోక రూ.25 వేల రూపాయలు రవీందర్ రెడ్డి. ద్వారా సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి పసుపులేటి సైదులు, మండల అధ్యక్షులు వై.వి.డి.రెడ్డి, సుధాకర్, కిషోర్ నాయక్, ఉపేందర్, బోయిన కృష్ణ, నగేష్, రమేష్, గరిణి నాగేశ్వరరావు పాల్గొన్నారు.



# ముత్యాలగూడెంలో మిర్చి చోరి

(కూసుమంచి-విజయంన్యూస్)



కూసుమంచి మండలం చేగోమ్మ గ్రామంలో నర్రా కోటయ్య తండ్రి నారాయణ అనే రైతుకు చెందిన మిర్చి పంటను గుర్తు తెలియని దొంగలు ఎత్తుకెళ్లారు. రైతు కోటయ్య తన వ్యవసాయం క్షేత్రంలో మిర్చి పంట కోసిన తరువాత కళ్ళంలో అరబెట్టాడు. కాగా శుక్రవారం అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు ఆటోలో దొంగతనంగా తీసుకెళ్లారు. రూ 80వేల విలువైన సుమారు 4క్వింటాల్ల మిర్చి దొంగలు ఎట్టుకెళ్లినట్లు రైతు పోలీసులకు ఫిర్యాదు చేసాడు.

# కాలేజీ బిల్డింగ్ పై నుంచి దూకి విధ్యార్ధిని ఆత్మహత్యాయత్నం

**మొన్న హార్వేస్ట్ లో నేడు శ్రీ చైతన్య కాలేజీలో విద్యార్ధుల ఆత్మహత్యలు**

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

విద్యార్థిని బిల్డింగ్ పైనుంచి దూకి ఆత్మహత్యాయత్నం చేసింది. ఈ ఘటన ఖమ్మం నగరంలో ఆదివారం చోటుచేసుకుంది. శ్రీ చైతన్య జూనియర్ కాలేజీలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతున్న నేలకొండపల్లి మండలానికి చెందిన చైతన్య(17) అనే విద్యార్థిని కాలేజీలో రెండో అంతస్తు నుంచి కిందికి దూకింది. గాయాలపాలైన ఆమెను వెంటనే కళాశాల సిబ్బంది నగరంలోని కిమ్స్ హాస్పిటల్కి తర లించారు. కాలేజీలో లెక్చరర్ మందలించడంతో విద్యార్థిని సూసైడ్ అటెంప్ట్ చేసినట్లు తెలుస్తోంది. విద్యార్థిని నేలకొండపల్లివాసిగా గుర్తించారు. ఆమె తల్లిదండ్రులకు సమాచారం అందించడంతో వారు ఖమ్మం. బయలుదేరారు. శ్రీ చైతన్య కళాశాలలో ఇలాంటి ఘటనలు ఇప్పటివరకు మూడు జరిగాయని విద్యార్థులు తెలుపుతున్నారు.

# మృతుల కుటుంబాలకు జావిద్ నివాళులు

**ఒక్కో కుటుంబానికి రూ. 10వేలు తక్షణ ఆర్థిక సహాయం ప్రకటించిన మహమ్మద్ జావిద్.**

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)



హైదరాబాద్-విజయవాడ 65వ జాతీయ రహదారిపై కట్టంగూరు శివారులో ఎరసానిగూడెం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఖమ్మం ఖిల్లా కు చెందిన ముగ్గురు యువకులు అక్కడిక్కడే మృతి చెందగా మరో నలుగురికి గాయాలు అయ్యాయి.విషయం తెలుసుకున్న ఖమ్మం నగర అధ్యక్షులు పీసీసీ మెంబర్ జావిధ్ గారు మృతులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆదివారం ఖిల్లా లోని వారి ఇళ్ళకు వెళ్ళి వారి కుటుంబాలను కలిసి ఓదార్చారు. ప్రమాదం జరిగిన తీరు వివరాలను అడిగి తేలుసుకున్నరు. దురదృష్టశాత్తూ ప్రమాదంలో మృతి చెందిన ఎండి ఇద్దాక్ (21) ఎస్ కే.సమీర్ (21), ఎస్ కే.యాసీన్ (18)కు తన నివాళుర్పించారు. చిన్న వయసులో ఆయా యువకులు ప్రాణాలు కోల్పోవడం విచారకారమన్నారు. ఆయా కుటుంబాలను ఆదుకుంటామని అన్నారు.వ్యక్తిగతంగా తక్షణ సహాయం క్రింద ఒక్కో కుటుంబానికి రూ.10 వేలు, మొత్తం మూడు కుటుంబాలకు రూ 30 వేల ఆర్థిక సహాయంను వారి కుటుబసభ్యులకు అందజేశారు..నివాళులర్పించిన వారిలో 38 డివిజన్ అధ్యక్షులు గౌస్, కాంగ్రెస్ నాయకులు ముక్రం,జహీర్, ముజాహిద్,వసీ పాషా, రుఖ్నుద్దిన్ ,తదితర నాయకులు పాల్గొన్నారు.

ఖాళీల వివరాలు :
ఖమ్మం: స్టాఫ్ రిపోర్టర్, ఖమ్మం ఆర్సి ఇన్చార్జ్, ఖమ్మం నగరం,కార్పో రేషన్, క్రైమ్, ఎడ్యుకేషన్.
పాలేరు: నేలకొండపల్లి, ఖమ్మం రూరల్. తిరుమలాయపాలెం
మధిర: ముదిగొండ, బోనకల్, చింతకాని, మధిర టౌన్, మధిర ఆర్సి ఇన్చార్జ్. ఎర్రుపాలెం
సత్తుపల్లి: వేంసూర్,
వైరా: వైరా టౌన్,సుజాత నగర్, కొణిజర్ల, కారేపల్లి.
www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది
విలేకర్లు కావలెను
సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు , నేర్పు గల జర్నలిస్టులకు విజయం తెలుగు దిన పత్రిక ఆహ్వానం పలుకుతోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు అసక్తి గల వారు సంప్రదించగలరు.
సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565.